లిఫ్ట్‌లో ఇరుక్కున్న నలుగురిని కాపాడిన ఫైర్ సిబ్బంది

జీడిమెట్ల, ఏప్రిల్ 30 : లిఫ్ట్‌లో ఇరుక్కున్న నలుగురిని కాపాడిన ఫైర్ సిబ్బంది కాపాడారు. ఈ ఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. కూకట్ పల్లి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. షాపూర్‌నగర్‌లోని కె.ఆర్.టి. కాంప్లెక్స్‌లోని లిఫ్ట్‌లో మంగళవారం అబ్దుల్ అఫిజ్ , అబ్దుల్ సమద్, అబ్దుల్ రశీద్, షాకీరా బేగం ఎక్కారు. మధ్యలో లిఫ్ట్ ఆగిపోవడంతో రెండు గంటల పాటు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు అందించిన సమాచారంతో కూకట్ పల్లి అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని వారిని కాపాడారు.

మనందరి లక్ష్యం 'కాసాని' విజయం

మియాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలోఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్


కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని గచ్చిబౌలి డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

మియాపూర్ , ఏప్రిల్ 30 : చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని మూడోసారి దక్కించుకోవటం ఖాయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. చేవెళ్ల అభ్యర్థి కాసానిని గెలిపించాలని కోరుతూ మియాపూర్ డివిజన్‌లోని న్యూ కాలనీ సహా పలు ప్రాంతాల్లో బల్దియా స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ మంగళవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. అన్నివర్గాల మద్దతుతో కాసాని గెలుపుతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

శేరిలింగంపల్లి : చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు లక్ష్యంగా ముందుకు సాగాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. గులాబీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించి కాసానిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దారుగుపల్లి నరేశ్, రాజు ముదిరాజ్, రాజు నాయక్, పాల్గొన్నారు.


శేరిలింగంపల్లి డివిజన్‌లో మహిళా నాయకురాళ్లతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





గుర్తుతెలియని మహిళ మృతి

మియాపూర్ , ఏప్రిల్ 30 : గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో చోటు చేసుకున్నది. మంగళవారం మియాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఠాణా పరిధిలోని ప్రకాశ్ నగర్ కొత్త కుంట చెరువు వద్ద 30 – 35 ఏండ్ల ఓ మహిళ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో విచారించినా వివరాలేవి తెలియరాలేదు. దాంతో కలావేని వెంకటేశ్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

PUBLIC NOTICE

I am concerned for my client I, **Manchikanti Anand Vivekanand,** S/o. Manchikanti Anand, Age: 34 Years, R/o. H.No. 108, New Vasavi Nagar, Secunderabad-15 represented by his father and GPA Holder Manchikanti Anand, S/o. Late Manchikanti Omprakash, Aged about 54 Years, R/o. H.No. 108, New Vasavi Nagar, Secunderabad-15, that he is the absolute owner and possessor ofHouse bearing No.2-42/A Part in Plot No.10/Part, admeasuring 159 Sq Yards or 132.92 Sq Meters, Ground Floor Plinth area of 740 Sft, (Commercial), First Floor Plinth area of 740 Sft, (Residential) Second Floor Plinth area of 740 Sft, (Residential) total Plinth area of 2220 Sft, in survey No.30, situated at Goutam Nagar, Behind Vijaya Bank, Chandanagar Village, Under GHMC Serilingampally Municipality & Mandal, Rana Reddy District, purchased the same from Y. Chandrashekar Reddy vide registered document bearing No.645/2020 dated 27-1-2020, registered at SRO, Serilingampally, that the Vendors of my Vendor N Ramesh and N Laxman, S/o. Nukala Veereshamhad sold the same vide registered sale deed bearing No.3152/2016 dated 11-3-2016, but still disputing the possession and title of my client by posing themselves as the owners of the said property. It has come to the knowledge of my client that the said persons my try to enter in any kind of transaction vizrental, MOU and alienation ofthe said property with the third parties. Therefore, General Public are hereby informed that if anybody deals with the N Ramesh and N Laxman in any kind of transactions shall be at risk and peril.

SK. AHMED SHAREEF
T Sham Kumar, Advocates,
1-9-1088/69-71, F.No.104, Yashasree Apts, Vidya Nagar, Hyd-44. Ph: 9949218284

'యూనిక్' ఉన్నత పాఠశాల ప్రభంజనం

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ శివయ్య, హెచ్ఎం నాగభూషణం

దుండిగల్, ఏప్రిల్ 30 : ఎస్ఎస్సీ బోర్డు మంగళవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్‌లోని యూనిక్ ఉన్నత పాఠశాల ప్రభంజనం సృష్టించింది. నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి ఫలితాల్లో నాలుగేండ్ల పాటు ప్రథమస్థానంలో నిలిచిన యూనిక్ హైస్కూల్ ఈ ఏడాది (2024) సైతం తన మొదటి స్థానాన్ని నిలబెట్టుకున్నది. మార్చిలో జరిగిన పరీక్షల్లో 147 మంది విద్యార్థులు హాజరవ్వగా 146 మంది ఉత్తీర్ణత సాధించారు. 22 మంది 10/10 జీపీఏ సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు. 14 మంది 9.8 సాధించగా, ఏడుగురు 9.7, 12 మంది 9.5, మరో 12 మంది 9.3, 13 మంది 9.2, మరో 13 మంది విద్యార్థులు 9/10 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను కరస్పాండెంట్ పి.శివయ్య, ప్రధానాచార్యులు ఎం.నాగభూషణం అభినందించారు. విద్యార్థుల ప్రతిభ, తల్లిదండ్రుల సహకారంతో పాటు తమ ఉపాధ్యాయులు అందించిన బోధనాపద్ధతులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 : పేకాట స్థావరంపై మాదాపూర్ ఎస్వోటీ, రాయదుర్గం పోలీసులు దాడి చేసి.. ఓ మహిళ ఆర్గనైజర్‌తో సహా 9 మంది నిందితులను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖాజాగూడలోని ఓ అపార్ట్‌మెంట్‌లో మహిళ పేకాట స్థావరం నిర్వహిస్తున్నది. విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్వోటీ, రాయదుర్గం పోలీసులు సోమవారం రాత్రి దాడిచేశారు. ఆమెతో పాటు 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ. 62,620, 11 సెల్ ఫోన్లు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

కుత్బుల్లాపూర్ : పేకాట ఆడుతున్న ముఠాను పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై రాం నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్ర రామారాజునగర్ కాలనీలో నలుగురు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయంగా వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేపట్టి పట్టుకున్నారు. రూ.12 వేలు పట్టుబడగా పేకముక్కలతో పాటు నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేశారు.

జస్ట్ డయల్‌ను ఆశ్రయించి మోసపోయారు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 : జస్ట్ డయల్‌ను ఆశ్రయించి కొందరు మోసపోయారు. ఈ ఘటన కుత్బుల్లాపూర్‌లో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. అత్తాపూర్‌కు చెందిన ఖలీద్ కుత్బుల్లాపూర్‌కు చెందిన జంగయ్య వద్ద రూ.10 వేలు, నాగేందర్ వద్ద రూ.30 వేలు, ఓ జవాన్ వద్ద రూ.20 వసూలు చేసి సోఫా సెట్టు కోసం కొలతలు తీసుకొని వెళ్లాడు. రెండు మూడు రోజుల్లో ఇస్తానని నమ్మబలికించాడు. తర్వాత ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో తాము మోసపోయామని బాధితులు గ్రహించారు. వెంటనే పేట్ బషీరాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమాభివృద్ధి

మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని జగద్గిరిగుట్టలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద, కార్పొరేటర్ జగన్


గాజులరామారం డివిజన్‌లో ఎమ్మెల్యే వివేకానంద, బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కేపీహెచ్‌బీ కాలనీ శిల్పా ఎవెన్యూ, విశ్వంభర కాలనీలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు

బాలాజీనగర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ శిలిషాబాబురావు, బీఆర్ఎస్ నాయకులు


కూకట్‌పల్లి డివిజన్‌లో సంగీత్‌నగర్‌లో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రచారంలో కార్పొరేటర్ సత్యనారాయణ

ఫతేనగర్‌లో పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు


బాలానగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

జనతానగర్‌లో.. మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


ప్రచారంలో.. అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం

నేడు ఓల్డ్‌బోయిన్‌పల్లిలో రోడ్ షో

బాలానగర్ , ఏప్రిల్ 30 : ఓల్డ్‌బోయిన్ పల్లి డివిజన్‌లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం 5 వేల మందితో రోడ్‌షో నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రియదర్శిని హోటల్ వద్ద నుంచి రోడ్ షో ప్రారంభమై వార్డు కార్యాలయం మీదుగా హస్మత్‌పేట చౌరస్తా నుంచి హస్మత్‌పేట ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రోడ్ షోకు మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరు కానున్నారని తెలిపారు.